సర్వులను సహజంగా పరివర్తన చేస్తుంది. పరివర్తనాశక్తి స్పష్టంగా ఉంటుంది. మొత్తం చక్రంలో చూడండి ధర్మశక్తి కలిగిన ఆత్మలు ఎవరైతే వచ్చారో వారి యొక్క విశేషత - మనుష్యాత్మలను పరివర్తన చేయటం. సాధారణ మానవుల నుండి పరివర్తన అయ్యి కొందరు బౌద్ధులుగా, కొందరు క్రైస్తవులుగా, కొందరు మత సాంప్రదాయులు అయ్యారు. కానీ పరివర్తన అయితే అయ్యారు కదా! అయితే ధర్మశక్తి అంటే పరివర్తన చేసే శక్తి. ఈ శక్తి ద్వారా మొదట స్వయాన్ని, తర్వాత ఇతరులను పరివర్తన చేస్తున్నారు. ధర్మశక్తి యొక్క రెండవ విశేషత - పరిపక్వత. కదిలేవారు కాదు. పరిపక్వతా శక్తి ద్వారానే పరివర్తన చేసుకోగలరు.

ఎన్ని అత్యాచారాలు జరిగినా, గ్లాని చేసినా, వ్యతిరేకం చేసినా తమ ధారణలో పరిపక్వంగా ఉంటారు. ఇవి ధర్మశక్తి యొక్క విశేషతలు. ధర్మశక్తి కలిగిన వారు ప్రతి కర్మలో నిర్మాణంగా ఉంటారు. ఎంతగా గుణాల యొక్క ధారణలో సంపన్నంగా ఉంటారో అంటే గుణాలు రూపీ ఫల స్వరూపంగా ఉంటారో, ఫల సంపన్నంగా ఉంటూ కూడా అంతగానే నిర్మాణంగా ఉంటారు. తమ నిర్మాణ స్థితి ద్వారానే ప్రతి గుణాన్ని ప్రత్యక్షం చేయగలరు. బ్రాహ్మణకులం యొక్క ధారణలు ఏవైతే ఉన్నాయో ఆ అన్ని ధారణల యొక్క శక్తిగా అవ్వటం అంటే ధర్మశక్తి కలిగిన వారిగా అవ్వటం. రాజ్యశక్తి మరియు ధర్మశక్తి రెండు సంస్కారాలు ఆత్మలో నిండాయా! రెండింటి యొక్క సమానత ఉందా?

ఈరోజు బాప్‌దాదా, పిల్లలందరు ఎంత వరకు రాజ్యశక్తి, ధర్మశక్తి యొక్క అధికారిగా అయ్యారు అనే చార్ట్ చూస్తున్నారు. నెంబర్‌వారీగా ఉంటారా లేక అందరు ఒకేవిధంగా ఉంటారా? నాది ఏ నెంబరు? అనేది తెలుసుకోగలుగుతున్నారా? ఇక్కడ అదరు రాజులే కూర్చున్నారు కదా!

## రాజ్యశక్తి మరియు ధర్మశక్తి యొక్క అధికారి పిల్లలతో బాప్‌దాదా యొక్క సంభాషణ......22-3-82

బాప్‌దాదా తన యొక్క సర్వ అధికారి పిల్లలను చూస్తున్నారు. శ్రేష్ఠ ఆత్మలైన మీకు మహిమ ఉంది - రాజ్యశక్తి మరియు ధర్మశక్తి రెండు శక్తులు ఒకరి చేతిలోనే ఉంటాయి. ఇది మీ భవిష్య ప్రాలబ్ధ రూపం యొక్క మహిమ. కానీ భవిష్యప్రాప్తికి ఆధారం - వర్తమానం యొక్క శ్రేష్ఠజీవితం. ధర్మశక్తి మరియు రాజ్యశక్తి ఎంత వరకు పొందారు అని బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూస్తున్నారు. సంస్కారాలు అన్నీ ఈ సమయంలోనే ఆత్మలో నిండుతాయి. ఇప్పటి రాజులే భవిష్యత్తులో రాజ్యాధికారిగా అవుతారు. ఇప్పటి ధారణా స్వరూప ఆత్మలే ధర్మశక్తిని పొందగలరు. అయితే ప్రతి ఒక్కరు మీలో ఈ రెండు శక్తులు ఎంత వరకు ధారణ చేసారు?

రాజ్యశక్తి అంటే అధికారి, అథార్టీ స్వరూపం. రాజ్యశక్తి కలిగిన ఆత్మ తన అధికారం ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా, తన యొక్క స్థూల, సూక్ష్మ శక్తులను నడిపించగలుగుతుంది. ఈ అధికారం రాజ్యశక్తికి గుర్తు. రెండవ గుర్తు - రాజ్యశక్తి కలిగిన వారు ప్రతి కార్యాన్ని లా అండ్ ఆర్డర్ ద్వారా నడిపించగలరు. రాజ్యశక్తి అంటే తల్లి, తండ్రి రూపంలో తమ ప్రజలను పాలన చేసే శక్తి కలిగిన వారు. రాజ్యశక్తి అంటే స్వయం కూడా సదా

Created by Universal Document Converter

అన్నింటిలో సంపన్నంగా మరియు ఇతరులను కూడా సంపన్నతలో ఉంచేవారు. రాజ్యశక్తి అంటే విశేష సర్వప్రాప్తులు ఉంటాయి - సుఖం, శాంతి, ఆనందం, ప్రేమ, సర్వగుణాలు యొక్క ఖజానాలతో నిండుగా ఉంటారు. ప్రజలను తయారు చేసుకునే వారే కానీ స్వయం ప్రజలుగా అయ్యేవారు కాదు కదా! అయితే స్వయాన్ని రాజ్యశక్తి ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మగా తయారుచేస్కోండి. రాజ్యవంశం యొక్క గుర్తులు ఏమిటో అర్థమైందా?

ఈవిధంగా రాజ్యశక్తి మరియు ధర్మశక్తి యొక్క అధికారి ఆత్మలకు, సదా సంపన్నంగా అయ్యి ఇతరులను సంపన్నంగా చేసేవారికి, పరివర్తనాశక్తి ద్వారా స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన చేసే శ్రేష్ఠ ఆత్మలకు, కల్పం అంతా మహిమ మరియు పూజకి యోగ్యంగా అయ్యే పవిత్ర ఆత్మలకు, సదా తమ పవిత్రతా గుణం ద్వారా సర్వులను గుణవంతులుగా చేసే గుణమూర్తి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితం యొక్క విశేషత - పవిత్రత..........24-3-82

పరమపవిత్రుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క పావన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ ఎంత వరకు పావనంగా అయ్యింది - అందరి యొక్క ఈ లెక్కల ఖాతా చూస్తున్నారు. బ్రాహ్మణుల యొక్క విశేషతయే - పవిత్రత. బ్రాహ్మణాత్మ అంటే పావన ఆత్మ. పవిత్రతను ఎంత వరకు ధారణ చేశారు అనే దాని యొక్క పరిశీలించే యంత్రం ఏమిటి? పవిత్ర భవ - ఈ మంత్రాన్ని అందరికీ స్మృతి ఇప్పిస్తున్నారు కానీ శ్రీమతం అనుసరించి ఈ మంత్రాన్ని ఎంత వరకు కార్యంలోకి తీసుకువచ్చారు? జీవితం అంటే సదాకాలికంగా ఉంటుంది. జీవితంలో సదా ఉంటున్నారు కదా! కనుక జీవితంలోకి తీసుకురావటం అంటే సదా పవిత్రతను ధారణ చేయటం. దీనిని పరిశీలించే యంత్రం ఏమిటో తెలుసా? అందరికీ తెలుసు మరియు చెప్తున్నారు కూడా పవిత్రత సుఖ, శాంతులకు జనని అని. అంటే ఎక్కడ పవిత్రత ఉంటుందో అక్కడ సుఖం, శాంతి యొక్క అనుభూతి తప్పకుండా అవుతుంది. దీని ఆధారంగా స్వయాన్ని పరిశీలన చేసుకోండి - మనసా సంకల్ప సహితంగా పవిత్రత ఉందా? దానికి గుర్తు- మనస్సులో సదా సుఖ స్వరూపం మరియు శాంతి స్వరూపం అనుభూతి అవుతుంది. ఒకవేళ ఎప్పుడైనా మనస్సులో వ్యర్థసంకల్పం వస్తే శాంతికి బదులు అలజడి వస్తుంది. ఎందుకు మరియు ఏమిటి అనే ప్రశ్నల కారణంగా సుఖ స్వరూపం యొక్క అనుభూతి అవ్వదు. మరియు సదా అర్థం చేసుకునే ఆశ పెరిగిపోతుంది - ఇలా జరగాలి, ఇది జరగకూడదు, ఇది ఎలా అవుతుంది, ఇది ఇలా ...... ఈ విషయాలను పరిష్కరించటంలోనే నిమగ్నం అయ్యి ఉంటారు. ఎక్కడ శాంతి ఉండదో అక్కడ సుఖం కూడా ఉండదు. అందువలన పరిశీలించుకోండి - ఏ సమయంలోనైనా ఏ రకమైన అలజడి అయినా సుఖం మరియు శాంతి యొక్క ప్రాప్తిలో విఘ్నరూపంగా అవ్వటం లేదు కదా! ఒకవేళ ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వచ్చినా సంకల్పశక్తిలో ఏకాగ్రత ఉండదు. ఎక్కడ ఏకాగ్రత ఉండదో అక్కడ సుఖ, శాంతి యొక్క అనుభూతి ఉండదు. వర్తమాన సమయం అనుసరించి ఫరిస్తాస్థితి యొక్క సంపన్నస్థితికి లేదా బాబా సమాన స్థితికి సమీపంగా చేరుకుంటున్నారు దాని ప్రకారంగా పవిత్రత


Created by Universal Document Converter